విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 24, మే 2024

# అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నాం

**విశాలాంధ్ర - నంద్యాల :** సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా సిద్ధం చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన ఛాంబర్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మీడియా వాయిస్ ద్వారా వివరాలు వెల్లడించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మాట్లా డుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల కౌంటింగ్ ను ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము ల్లోని ఈవియంలకు మూడు అంచెల భద్రత కల్పించా మన్నారు. స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన ఈవీఎంలను వెబ్ కాస్టింగ్ ద్వారా కనెక్ట్ చేయబడిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాలలో బ్యారీ కేడింగ్, ఐరన్ మెస్ ఏర్పాటు తదితర పనులు జరుగు తున్నాయన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్ పాసుల జారీ నిమిత్తం ఈనెల 27వ తేదీలోగా వివరాలు ఇవ్వాలని సంబంధిత రాజకీయ పార్టీలకు తెలిపామన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద సిఏపిఎఫ్, ఎస్ఏపి, సివిల్ బలగాలను ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో, స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, కౌంటింగ్ కోసం అడిషినల్ ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టె ంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమిం చడం జరిగిందని, కౌంటింగ్ అధికారులకు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసి మూడు రోజుల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తా మన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతు న్నామని, ఇందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జూన్ 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురుకు మించి వ్యక్తులు ఎవరు గుమికూడి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. బాణసంచా సామాగ్రి విక్రయాలను కూడ నిషేధించామని కలెక్టర్ వెల్లడించారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంచి పట్టాలివ్వాలి : సీపీఐ

**విశాలాంధ్ర - పాములపాడు :** మండలంలోని, నందికొట్కూరు నియో జకవర్గంలో భూ స్వామ్య పెత్తందారుల చేతుల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగ నాయకులు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, నందికొట్కూరు సీపీఐ నాయ కులు రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం 6 మండలంలోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల చొప్పున పంపిణి చేయాలనీ అలా చేయని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచి పెడతామని హెచ్చరించారు. నందికొట్కూరు నియో జకవర్గంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు గ్రామీణ ప్రాంతాల్లో పెత్తందారుల చేతుల్లో ఉన్నాయని నిరుపేదలైన భూమి లేని వారికి కుటుంబానికి 5 ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు,ఇళ్ళు లేని నిరు పేదలకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని వారు కోరారు. ప్రైవేట్ సంస్థలకు పారిశ్రామిక వేత్తలకు భూములు అక్రమంగా ఆక్రమణలో ఉన్నాయని, అలాంటి భూములు పంచాలని లేనిపక్షంలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచు తామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా నాయ కులు మోట రాముడు, కొత్తపల్లి, పాములపడు, ఆత్మకూరు మండల నాయకులు ప్రతాప్, వెంకటశివుడు, యేసేపు పాల్గొన్నారు.

## జోరందుకున్న వ్యవసాయ పనులు

**విశాలాంధ్ర -ఉయ్యాలవాడ:** ఈ ఏడాది ఖరీఫ్ కు ముందుగానే ఉయ్యాలవాడ మండలంలో భారీ వర్షం కురిసింది. జిల్లాలోనే అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వర్షాధార మెట్ట పైరులు సాగు చేసేందుకు ముందస్తుగా పొలం దుక్కులు దున్నేందుకు అవకాశం లభించింది. దీంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. విత్తు ఎత్తడం, ఇదివరకే సాగుచేసిన మొక్కజొన్న, మిరప, పత్తి, తదితర పంట పొలాల్లో వ్యర్థాల తొలగింపు, సేంద్రీయ ఎరువులు తరలించడం వంటి పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. మండల పరిధిలోని 11 రైతు భరోసా కేంద్రాల పరిధిలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో 2724 హెక్టార్లలో ప్రధానంగా వరి, మొక్కజొన్న, మిరప, పత్తి, కంది, మినుము, సోయాబీన్, పొగాకు, జొన్న పంటలు సాగు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో కూడా పంటలు సాగు చేపట్టేలా వ్యవసాయ అధికారులు రైతులను ప్రోత్సహిస్తున్నారు. పంటలు సాగు చేసే సమయంలో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండానే ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు ముందే రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచెందుకు ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

**విశాలాంధ్ర - కొత్తపల్లి :** సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు సీఐ ఎం. నాగభూషణ్ అన్నారు. కొత్తపల్లిలోని పోలీసు స్టేషన్‌లో ఎన్నికల ఫలితాల రోజున అనుసరించాల్సిన నియమాలపై ఆయా పార్టీల రాజకీయ నాయకులతో సీఐ కొత్తపల్లి ఎస్ఐ కె.హరిప్రసాద్ తో కలిసి గురువారం సమీక్షించి మాట్లాడారు. ఎన్నికల కోడ్ జూన్ 6వ తేది వరకు అమలులో ఉంటుందన్నారు. ఫలితాల రోజున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌంటింగ్ రోజున ఎటువంటి బాణసంచా, టపాసులు కాల్చడం వంటివి నిషేధించినట్లు చెప్పారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

## భూమా కుటుంబ డ్రైవర్ ప్రమాదంలో దుర్మరణం

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** పట్టణానికి చెందిన శశి (భూమా కుటుంబ డ్రైవర్) అర్థరాత్రి సమయంలో తెల్లవారితే గురువారం మోటార్ సైకిల్‌పై నుంచి పడి దుర్మరణం చెందాడు. విషయం తెలిసిన వెంటనే తాలూకా టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్‌లు శశి మృతదేహానికి నివాళులర్పించారు. శశి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## 21 మంది టీడీపీ వర్గీయులు అరెస్టు

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** మండలంలోని పెట్నికోట గ్రామంలో ఎన్నికల సందర్భంగా గొడవకు పాల్పడిన 21 మంది టీడీపీ వర్గీయులను అరెస్ట్ చేసినట్లు సీఐ గోపీనాథ్ రెడ్డి గురువారం తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగావారు ఘర్షణలకు పాల్పడ్డారన్నారు. ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో వారిని అరెస్ట్ చేసి కోవెలకుంట్ల కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించగా నిందితులను ఆళ్లగడ్డ సబ్ జైల్‌కు తరలించారు.

## అనువణువునా తనిఖీలు చేస్తున్న పోలీసులు

**విశాలాంధ్ర- కోవెలకుంట్ల:** మండల కేంద్రంలోని కలుగొట్ల గ్రామంలో గురువారం కార్డెన్అండ్ సర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ ఈ ఆపరేషన్ భాగంగా కలుగొట్ల గ్రామంలోని ట్రబుల్ మాంగర్స్, రౌడీ సస్పెక్ట్ షీట్లు ఉన్న వారిని అదేవిధంగా అనుమానం ఉన్న వారి ఇళ్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలోసరైన పత్రాలులేని 11 మోటార్ సైకిళ్లను సీజ్ చేయడం జరిగింది. అనంతరం ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి జూన్ 4న ఎలక్షన్ కౌంటింగ్ రోజున అందరూ గ్రామంలోనే ఉండాలని బయటకు ఎక్కడికి పోవద్దని ప్రజలను హెచ్చరించారు. ఎస్సై వరప్రసాద్, రేవనూరు ఎస్సై రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమయ్య స్వామి వారి జయంతి

**విశాలాంధ్ర - నంద్యాల :** శ్రీ భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల క్రింద వెలసిన పదకవితా పితామహుడు శ్రీ అన్నమయ్య స్వామి వారి జయంతి సందర్భంగా సంజీవనగర్, శ్రీనివాసనగర్ పుర వీధుల్లో "నగర సంకీర్తన", పిదప స్వామి వారికి పంచామృత అభిషేకం, అలంకరణ, శ్రీ భక్తంజనేయ స్వామి భజన మండలి సభ్యులు శ్రీ అన్నమయ్య స్వామి వారి కీర్తనలతో అఖండ భజన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో చేశారు. ఈ దివ్య కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవు : జిల్లా అధికారి

**విశాలాంధ్ర -రుద్రవరం :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి మంజులా వాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులతో, వైద్యాధి కారులతో సచివాలయ, రెవెన్యూ సిబ్బందితో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ట్యాంకులను నెలకు రెండుసార్లు చొప్పున తప్పనిసరిగా క్లోరినేషన్ చేయించాలన్నారు. గ్రామాలలో మురుగునీరు నిల్వ ఉన్న చోట మురుగును తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు . ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే అలాంటి అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో రామచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ పలువురు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**అవినీతిపై విచారిస్తాం :** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గత నాలుగు సంవత్సరాల క్రితం దాదాపు రూ.70 లక్షలను పక్కదారి పట్టించారనే వచ్చిన ఆరోపణలపై అధికారులు అవినీతిపై చేపట్టిన విచారణ తనకు తెలియదని జిల్లా పంచాయతీ అధికారి మంజులాదేవి అన్నారు. అప్పట్లో విధులు నిర్వహిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు వారిపై చేపట్టిన విచారణను తప్పకుండా తెలుసుకొని పూర్తి సమాచారాన్ని చెబుతానని ఆమె అన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలను శాశ్వత ప్రాతిపదికన చేపట్టడం ఆశాజనకం

**విశాలాంధ్ర - నంద్యాల:** ఉపాధ్యాయ బదిలీలను ప్రతి సంవత్సరము వేసవి సెలవుల్లో నిర్వహించడం వలన విద్యార్థులకు సకాలంలో విద్యాబోధన జరుగుతుందని, ఉపాధ్యాయుల్లో బదిలీల గందరగోళం లేకుండా ఉంటుందని, ప్రస్తుతం ఉన్నటువంటి విద్యా వ్యవస్థలో పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుల అండదండలు ఉన్న ఉపాధ్యాయులకు గవర్నమెంట్ ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇచ్చి వారు కోరుకున్న ప్రదేశాలకు బదిలీలు జరుగుతూ ఉంటే సామాన్య ఉపాధ్యాయులకు దీనివలన ఉపాధ్యాయ ఖాళీలన్నీ పైరవీలతో భర్తీ చేయడం వలన ఫోర్త్ కేటగిరి ఉన్న ఉపాధ్యాయులు మరల ఫోర్త్ కేటగిరీకే బదిలీలు జరగడం సర్వసాధారణమైనదనీ ఎస్టీయు జిల్లా ప్రెసిడెంట్ మౌలాలి పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎన్నిసార్లు పైరవి బదిలీలను చేయకూడదన్న కూడా రాజకీయ నాయకులు బదిలీలు చేపట్టడం జరుగుతూనే ఉన్నదనీ, ఇప్పటికైనా ప్రభుత్వము శాశ్వత ప్రాతిపదికన మే నెలలో ఉపాధ్యాయ బదిలీలను చేపట్టి ఉపాధ్యాయు లందరికీ న్యాయం చేయాలని ఎస్టియు రాష్ట్ర సెక్రెటరీ గోపాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మౌలాలి డిమాండ్ చేశారు. రామిరెడ్డి, నాగేంద్రకుమార్, సుబ్బయ్య, చంద్రశేఖర్ వెంకటేశ్వరరావు రమణారెడ్డి శ్రీనివాసులు శ్రీనివాసు రెడ్డి పురుషోత్తం రెడ్డి ఆచారి తిరుపతయ్య ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

## అఖిలప్రియ అనుచరుడి హత్యాయత్నం కేసులో మరో ముగ్గురు అరెస్ట్

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** మాజీమంత్రి భూమా అఖిలప్రియ అనుచరుడు నిఖిల్ పై హత్యాయత్నం కేసులో గురువారం ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ విలేకరుల సమావేశంలో నిందితులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఖిల్ అత్యాయత్నం కేసులో నంద్యాలకు చెందిన షిండే చంద్రకుమార్, షేక్ మాలిక్ బాష, రుద్రవరం మండలం చిత్రేనిపల్లె గ్రామానికి చెందిన తప్పేట నరసింహులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే కేసులో మే 17వ తేదీన ఆళ్లగడ్డకు చెందిన నూలి అశోక్, నాగుల రవిలను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపించామన్నారు. ఈ కేసుకు సంబంధించి అట్లా వెంకటసుబ్బారెడ్డి, ఆటో డ్రైవర్ చంటిలు పరారీలో ఉన్నారని వారికోసం గాలిస్తున్నామని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ రమేష్ బాబు, పట్టణ ఎస్ఐ షేక్ నగీన, హెడ్ కానిస్టేబుల్ కోటి లు పాల్గొన్నారు.

# ఇలా ఉంటే ప్రమాదాలు జరగవా..?

**విశాలాంధ్ర -రుద్రవరం :** మండలంలోని మందలూరు గ్రామానికి మంచినీటిని ప్రజలకు అందించే మోటర్ వద్ద విద్యుత్తును అందించే తీగలు విద్యుత్ స్తంభం లేక కరెంటు తీగలు భూమికి వేలాడుతూ ఒకపక్క దర్శనమిస్తుంటే, మరోపక్క విద్యుత్ స్తంభం లేక స్టార్టర్ బాక్సు, ఫీజు క్యారియర్ లు భూమి పైనే ఉండడంతో ఏ క్షణంలో మూగజీవాలకు, మనుషులకు ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు హడలిపోతున్నారు. గురువారం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామస్తులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మోటార్ వద్ద విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతూ ఉన్నాయని ప్రమాదం జరగకుండా ఉండేందుకు గాను మోటార్ వద్ద ఒక విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు సంబంధిత అధికారికి తెలిపిన గత రెండు నెలల నుండి ఇప్పటివరకు అధికారులు స్పందించలేదన్నారు. ఉంటే అటు మనుషులకు ఇటు మూగజీవాలకు ప్రమాదం సంభవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరగక ముందే ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటిని అందించే మోటార్ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని వారు తెలిపారు.

## మెడికల్ స్టోరుల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తే చర్యలు

**విశాలాంధ్ర - చాగలమర్రి :** మండల కేంద్రంలో, గ్రామా లలో మెడికల్ షాప్ లలో వైద్య పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తోపాటు షాపును మూసి వేయడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరిం చారు. గురువారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో మెడికల్ షాపులలో మందుల షాప్ నిర్వాహకులు తమ షాపులలోనే రోగులకు చికిత్సలు నిర్వహిస్తున్నారని పిర్యాదులు అందాయన్నారు. డాక్టర్లు రాసిన మందుల చీటీలతోనే తమ షాపులలో ఔషధాలను ఇవ్వాలని కోరారు. మందుల షాపులలో నిర్వహకులు చికిత్సలు నిర్వహిస్తే కఠిన చర్యలతో పాటు సంబంధిత షాప్‌ల అనుమతులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మాత్రమే నిర్వహించాలన్నారు. ఎంబిబిఎస్ చదివిన డాక్టర్ల మాదిరి ట్రీట్మెంట్ చేస్తే వైద్యం వికటించి రోగులకు జరగరానివి జరగవచ్చని హెచ్చరించారు. రోగుల విషమ పరిస్థితిని బట్టి సమీపంలోని ఆస్పత్రులకు తరలించాలని సూచించారు. ఈయన వెంట డిఐఓ డాక్టర్ ప్రసన్న లక్ష్మి, మండల వైద్యాధికారి ఇమ్రాన్, తదితరులు ఉన్నారు.

## ఎస్సై పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారి హల్చల్

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాలలో ఎస్ఐ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారి హల్చల్ చేసాడు. జిరాక్స్ సెంటర్ నడు పుకుంటున్న యువకుడిపై మరో వ్యక్తితో కలిసి నకిలీ ఎస్ఐ దాడి చేసాడు. జిరా క్స్ విషయంలో యువకుడుపై దాడికి పాల్పడిన నకిలీ ఎస్ఐ, మరో వ్యక్తి జిరాక్స్ కాపీ ఒక్క రూపాయికి ఇవ్వా లంటూ, తాను ఎస్ఐనంటూ దౌర్జన్యా నికి పాల్పడిన రామకృష్ణ అనే నకిలీ ఎస్ఐ. మీరు ఏ స్టేషన్‌లో ఎస్ఐ అని స్థానికులు అడగగా పొంతన లేని సమా ధానాలు చెప్పాడు. యువకుడిపై దాడిని పక్క దుకాణాల వారు అడ్డుకున్నప్పటికీ రామకృష్ణ అతనితో పాటు మరో వ్యక్తి పిడుగుద్దులతో దాడిచేసి మూగ దెబ్బలు కొట్టిన ఇద్దరు దుండగులు. తాను ఎస్ఐని అని చెప్పడంతో అనుమానం వచ్చిన స్థానికులు జిల్లా ఎస్పీకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఎస్పీ ఆదేశాలతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నకిలీ ఎస్ఐని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ శాఖ పేరును వాడుకోవడంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నకిలీ ఎస్సై రామకృష్ణ, మరో వ్యక్తి పై తీవ్ర ఆగ్రహం చేశారు. ఎస్సై పేరుతో రామకృష్ణ అనే వ్యక్తి, అతనితో పాటు మరొకరు తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టారని బాధిత యువకుడు పత్తి వెంకట సత్య ఉదయ్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాను ఎస్ఐనంటూ దాడికి పాల్పడిన రామకృష్ణ అనే వ్యక్తి గతంలో ఆర్టీసీలో సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తూ ఉద్యోగం నుండి తొలగింపబడినట్లు పోలీసుల విచారణలో వెల్లడయినది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ పేరు చెప్పి దందా నడుపుతున్న, దాడికి పాల్పడిన నకిలీ ఎస్సై రామకృష్ణ అతని సహకరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధిత యువకుడి కుటుంబ సభ్యులు పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఆగిన ఉర్దూ పాఠశాల భవన నిర్మాణ పనులు

- ఆరేళ్లు గడిచినా పూర్తికాని వైనం
- తాగునీరు, మరుగుదొడ్లు లేక ఇక్కట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు

**విశాలాంధ్ర - చాగలమర్రి:** చాగలమర్రిలోని ఉర్దూ పాఠశాలలో కనీస వసతులు లేవు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉండడంతో రెండు ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేశారు. రెండు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు లేవు. ఉర్దూ పాఠశాల స్థాయిని 5 నుంచి 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేశారు. పాఠశాల స్థాయి పెంచిన సమస్యలు పరిష్కరించ లేదు. పాఠశాలలో తాగునీరు, వంటగది, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. పాఠశాల భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించిన నేటికీ పనులు పూర్తి కాలేదు. రూ.24 లక్షల మైనార్టీ నిధులతో భవన నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు చేపట్టారు. రూ.23 లక్షల వరకు పనులు చేశామని, మరో రూ.5 లక్షలు బిల్లు రావాలని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలు ప్రారంభించే నాటికైన ఉర్దూ పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## 29న సాధారణ సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29న బుధవారం నాడు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరగనుందని, సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ మెంబర్లు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## విగ్రహాలు ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :** పట్టణ శివార్లలోనే కాచింతల క్షేత్రం ఆలయ ఆవరణంలో విగ్రహాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. గురువారం ఆలయ అర్చకులు శివ శంకర్ శర్మ తెల్లవారుజామున యధావిధిగా పూజలు చేసేందుకు ఆలయానికి రాగా అక్కడ రాగి చెట్టు అరుదు పై ఉన్న సుబ్రహ్మణ్యస్వామి, నాగుల విగ్రహాలు ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్ బాబు బృందం వెంటనే కాచింతల క్షేత్రానికి వెళ్లి పరిశీలించారు. ధ్వంసం చేసిన దుండగులపై ఆచూకీ కోసం గాలిస్తున్నామని పట్టణ సీఐ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివ శంకర్ శర్మ మాట్లాడుతూ విగ్రహాలను ధ్వంసం చేయడం పై ఆందోళన వ్యక్తం చేశారు. కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## కుక్కల దాడిలో దుప్పికి గాయాలు

**విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ :** ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో దారి తప్పి గ్రామ శివారులోని వచ్చిన దుప్పిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన ఘటన ముస్టపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం ఉదయం అటవీ ప్రాంతం నుండి దారి తప్పి వచ్చిన దుప్పి గ్రామ శివారులోకి రావడంతో కుక్కలు వెంబడించి దాడి చేశాయి.. కుక్కల దాడి నుంచి తప్పించుకొని ఓ ఇంట్లోని బాత్రూమ్‌లో దాక్కుంది. దీనిని గమనించిన గ్రామస్థులు కుక్కలను చెదరగొట్టి దుప్పిని రక్షించారు. అనంతరం సమాచారం అందుకున్న ఆత్మకూరు అటవీ శాఖ అధికారులకు దుప్పిని బైర్లూటి వన్యప్రాణి వైద్య శాలకు తరలించి చికిత్స అందించారు. దుప్పికి ఎటువంటి ప్రాణహాని లేదని మళ్లీ అడవిలోనే వదిలేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

# అన్న చేతిలో తమ్ముడు హత్య

**విశాలాంధ్ర - కోడుమూరు :** మండలంలోని ఆమడగుంట్ల గ్రామంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్యన చోటు చేసుకున్న ఆస్తికోసం తగాదాలో అన్న చేతిలో తమ్ముడు హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కోడుమూరు మండలంలోని ఆమడగుంట్ల గ్రామంలో భాస్కర్, వెంకట్రాముడు అనే అన్నదమ్ముల మధ్య నెలకొన్న ఆస్తి తగాధ కారణంగా అన్న భాస్కర్ చేతిలో తమ్ముడు వెంకట రాముడు (32) హత్యకు గురైన సంఘటన జరిగింది. బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో వెంకటరాముడు తన కళ్ళం దొడ్డిలోని గడ్డివాము వద్ద ఉండగా,అన్న భాస్కర్ మద్యం మత్తులో తమ్ముడు వెంకటరాముడుపై ఆస్తి విషయంలో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవలో అన్న భాస్కర్ మేడితాకు (వ్యవసాయ పనిముట్టు) తీసుకొని వెంకటరాముడుపై దాడి చేశాడు. దీంతో తలకు తీవ్ర గాయాల పాలైన వెంకట్రాముడు అక్కడికక్కడే అపస్మారక స్థితిలో చేరిపోయాడు. గొడవ విషయం తెలుసుకున్న భార్య శోభ సంఘటన స్థలానికి చేరుకుని గాయాలపాలై, నిస్సహాయ స్థితిలో పడిపోయిన వెంకటరాముడు చూసి నివ్వరపోయింది. భర్త వెంకట్రాముడు అప్పటికే మృతి చెంది ఉండడంతో బోరున విలపించింది. విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు గ్రామానికి చేరుకొని మృతుడు వెంకట్రాముడు మృతదేహాన్ని కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు వెంకట్రాముడుకు భార్య శోభ తోపాటు ముగ్గురు కుమార్తెలు సంతానం. భార్య శోభ ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సార్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్

**విశాలాంధ్ర - కర్నూలు :** విద్యార్థుల ప్రాణాలు పోయిన పర్లేదు డబ్బే లక్ష్యంగా నడుస్తున్న ఎస్ఆర్ కళాశాల గుర్తింపు రద్దుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో నగర శివారులోని తాండ్రపాడు లో ఉన్న ఎస్సార్ కళాశాల ముందర ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టాను రాజ్యంగా అడ్మిషన్ నిర్వహించుకుంటూ ఉన్నారన్నారు. కర్నూలు నగరంలో ఉన్నఎస్సార్ ఇంటర్మీడియట్ కళాశాలలో డబ్బే ధ్యేయంగా నడుస్తూ ఉన్నాయని ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టాను రాజ్యంగా కళాశాల నడుపుతా ఉన్నారని వారు అన్నారు .కర్నూలు నగరంలో గాంధీనగర్ లోపల ఉన్నటువంటి ఇంకా పని పూర్తికాని ఒక బిల్డింగులలో ఎస్సార్ కళాశాల అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించుకుంటూ అక్కడే విద్యార్థులకు క్లాసులు బోధిస్తూ ఉన్నారని ఇది చాలా సిగ్గుచేటు అయిన విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను వదిలినప్పటికీ ఎస్సార్ కళాశాల ముందస్తుగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లను నిర్వహించుకుని ఇప్పటికే క్లాసులను కూడా నిర్వహిస్తుందన్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని విద్యార్థులకు తీవ్ర ఒత్తిడితో కూడుకున్నటువంటి విషయమని ఇంతటి ఒత్తిడి ఉంటున్న కూడా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన కూడా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ ఏమాత్రం పట్టనట్లు ఆయన రూమ్ కి మాత్రమే ఆయన పరిమితమయ్యారని విద్యార్థుల భవిష్యత్తును ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అటువంటి ఆర్ఐవోని తొలగించాలన్నారు. ఎస్ఆర్ కళాశాల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. కళాశాలలో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తూ ఆర్ఐఓ గురవయ్య శెట్టికి అక్కడి నుంచే కాల్స్ చేసినప్పటికీ ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నాయన్న సాకు చెబుతూ ఇన్ డైరెక్ట్ గా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలను పట్టించుకోవడంలేదని వారికి సపోర్ట్ చేసేలా ఉన్నాయని వెంటనే ఎస్ఆర్. కళాశాలను సీజ్ చేయాలని నిబంధనలను తుంగలో తొక్కి ఇప్పటికే హాస్టల్లోని కూడా నడుపుతున్నటువంటి కళాశాల మీద క్రిమినల్ కేసులు బనాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి.అశోక్ నాయకులు నవనీత్ సూరి మెహబూబ్ బాష శ్రీను నరేంద్ర షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

**విశాలాంధ్ర - కర్నూలు :** 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల విధులలో అనారోగ్య కారణాల వల్ల, సర్జరీలు చేయించుకోవడం వలన విధులకు హాజరుకాని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అన్యాయమని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్.గోకారి, సెక్రటరీ జనరల్ జి.తిమ్మప్పలు అన్నారు. దీనిని జిల్లా ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే వారిని మానవతా దృక్పథంతో సస్పెన్షన్ ఉత్తర్వులను ఎత్తివేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె శ్యామ్యూల్‌ను వారు కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఉపాధ్యాయులు తమ ఎన్నికల విధులకు హాజరై ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారని, కొద్దిమంది మాత్రమే వారి అనారోగ్య కారణాల వలన, అకస్మాత్తుగా సర్జరీలు చేయించుకోవడం వలన హాజరు కాలేకపోయారనే ఆ నెపంతో వారిని విధుల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. మానవతా దృక్పథంతో విధులలో చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నుండి టీకే జనార్ధన్, యూటీఎఫ్ నుండి యుఆర్ఏ రవి కుమార్, నవీన్ పాటిల్, కాంతారావు, జయరాజు, ఏపీటీఎఫ్ 257 నుండి తిక్కస్వామి, ప్రతాప్, ఎస్టీయూ నుండి గోవింద్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేకుండా అమ్మితే చర్యలు తప్పవు

**విశాలాంధ్ర-పత్తికొండ:** మండలంలోని విత్తన షాపులపై మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరాముడు గురువారం తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించినప్పుడు తగిన రసీదులు ఇవ్వాలని, ఎవరైనా బిల్లులు ఇవ్వని ఎడల వారి లైసెన్సు రద్దు చేస్తామన్నారు. రైతులు లూజు విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదన్నారు. అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రైతులు అడిగిన విత్తనాలనే ఇవ్వాలన్నారు. విత్తనాలు, పురుగుల మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తిరుణాల

**విశాలాంధ్ర -వెల్దుర్తి:** పట్టణ సమీపంలోని రేణుకా ఎల్లమ్మ తిరునాల ఘనంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అర్చన, పూర్ణాహుతి, కుంకుమోత్సవం తదితర సేవలు భక్తులు ఇంటి నుండి తెచ్చి అమ్మవారికి అర్చకుల ద్వారా బోణాలు సమర్పిస్తారు. అనంతరం ఆలయం చుట్టూ రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు.

## ఆసుపత్రుల్లో కాన్పు.. తల్లి బిడ్డలకు సురక్షితం

**విశాలాంధ్ర -తుగ్గలి:** గ్రామీణ ప్రాంతాలలో గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు అయితే తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల కేంద్రాన్ని, ల్యాబ్‌ను, డెలివరీ రూమును, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఉన్న పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్నలను పొందాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో డెలివరీ కేసులో పెంచాలని తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవం అయిన తర్వాత తల్లి బిడ్డ డిస్చార్జ్ అయ్యే లోపు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని తెలిపారు.అక్టోబర్ 2023 వ సంవత్సరం ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన నూతన విధానము పై గర్భిణులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యా సంస్థల్లో చేరేందుకు, డ్రైవింగ్ లైసెన్స్‌కు, ఓటరు జాబితా రూపొందించేందుకు, వివాహాల నమోదుకు పాస్పోర్ట్ జనన పత్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ కే ప్రవీణ్ కుమార్, జి.ప్రతిమ, డీపీఏవో మరియాదాస్, పీహెచ్ఎన్ సరస్వతి, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ఫార్మసిస్ట్ రమేష్, ల్యాబ్ టెక్నీషియం మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెలలో వేలం పాటలు జరిపిస్తాం

**విశాలాంధ -హొళగుంద :** మేజర్ పంచాయితీలోని వారపు సంత మార్కెట్ జాకాతి వసూలు, బస్టాండ్ వాహనాల రుసుముల వసూలు, పశువుల కమేల, సుజలా స్రవంతి ఫిల్టర్ నీటి వేలం పాటలను జూన్ నెల 20 తేదీ నుండి 25 తేదీ మధ్యలో జరుపుతామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ గురువారం తెలిపారు. గ్రామ సర్పంచ్ చెలువాది రంగమ్మ, ఉప సర్పంచ్ మీనాక్షి, వార్డ్ మెంబర్లు డిఎల్బిఓల ఆధ్వర్యంలో వేలంపాటలు జరుగుతాయని అన్నారు. కేవలం 9 నెలలకు మాత్రమే జరుగుతాయని దీనిని వేలంపాటదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. వేలం పాటలు పాల్గొనేవారు లక్ష రూపాయల ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలం పాటలు వేలంపాటదారులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాయతీ ఆదాయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేలం పాటల కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించామని అనుమతి వచ్చిన వేలం పాటలు నిర్వహిస్తామని వేలం పాటల్లో పాల్గొనేవారు పంచాయితీ దిన వేళల్లో గ్రామ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. సమావేశంలో వైకాపా నాయకుడు చెలువాది పంప, భంగిడి బాష పాల్గొన్నారు.

# కాసులు ముట్టనిదే ఫైల్ కదలదా..?

- తీరుమారని రెవిన్యూ సిబ్బంది
- సర్వేయర్లు వీఆర్వోలు..
- మండలంలో పైసలిస్తినే పని చేస్తున్న రెవెన్యూ అధికారులు

**విశాలాంధ్ర - దేవనకొండ :** రాజకీయ నాయకులు చెబితే ఏపనైనా చేస్తారు. సామాన్య పేదలు వెళితే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ పనులు చేయకుండా తిప్పుకుంటారు. లేదంటే డబ్బులు ఇస్తేనే పని చేస్తున్నారనే బలమైన వాదనుంది. గతంలో ఈ మండలంలో పని చేసిన రెవెన్యూ సిబ్బందిలో కొంతమంది భూ రికార్డులను మార్చేశారనే ఆరోపణలు ఉన్నవి. ఆ తప్పులు సరి చేయాలంటే కాసులివ్వాల్సిందేనని రైతులు వాపోతున్నారు. గతంలో జరిగిన భూ సమీకరణలో ఎన్‌వోసీల కోసం వెళ్లిన రైతుల నుండి వేల రూపాయలు వసూలు చేశారని ఆరోపణలు కోకొల్లలు. పట్టాదారు పాస్‌పుస్తకాలకు రూ.10 వేల నుండి రూ.15 వేల వరకూ వసూలు చేస్తున్నారు. 10 ఎకరాలకు పాస్ పుస్తకం ఇవ్వాలంటే వేలల్లో డిమాండ్ చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. దీనికంతటికీ నేతల అండ దండలే కారణమనే విమర్శలు లేక పోలేదు.

**భూ సర్వేకూ కాసులు కొట్టాల్సిందే :** భూములను సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలన్నా సొమ్ము చెల్లించుకోవాల్సిందే. వేలకు వేలు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపణలున్నాయి. కాసులు కొట్టనిదే ఫైల్ కదలదంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేకు రాకుండా రిపోర్టులు ఇస్తుండడంతో భూరికార్డుల్లో తప్పులు ఎక్కువగా వస్తున్నాయంటున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు ఒక్కోసారి భూరికార్డులు కూడా మార్చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అంతేగాక సర్వేయర్ రిపోర్టు నుండి తహశీల్దారు సర్టిఫికెట్ ఇచ్చే వరకూ సొమ్ము కొట్టాల్సిందేనని చెబుతున్నారు. క్వారీలకు ఎన్‌వోసీలు, ఇతర పనులకు అధిక మొత్తాల్లో వసూలు చేశారని చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఉద్యోగి ఒకరు భూరికార్డుల్లో తప్పులను సరిచేసినందుకు వేలల్లో దండుకున్నారని విమర్శిస్తున్నారు.

**పరిపాటిగా మారిన వీఆర్‌వోల అవినీతి :** గ్రామ స్థాయిలో కొందరు వీఆర్‌వోలు రైతుల నుండి, ప్రజల నుండి ప్రతి పనికీ సొమ్ము దండుకుని జేబులు నింపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. మట్టి తవ్వకాల్లో అక్రమాలకు కొమ్ముకాసి సొమ్ము దండుకున్న పరిస్థితి ఉందంటున్నారు. కొందరు బయట వ్యక్తులను అసిస్టెంట్లుగా పెట్టుకుని డబ్బులు వసూలు చేయిస్తున్నారనే వాదనుంది. ఇలాంటి అవినీతి ముద్ర వేసుకున్న కార్యాలయానికి దేవనకొండ రెవెన్యూ సిబ్బందిపై అవినీతికి చెక్ పెడతారని ప్రజలు, రైతులు ఆశిస్తున్నారు. ఈ అవినీతిని అరికట్టాల్సిన బాధ్యతపై అధికారులకు ఉందంటున్నారు.

## వాగ్వివాదానికి దిగిన ఉపాధి కూలీలు

**విశాలాంధ్ర-హొళగుంద :** మండలంలోని గజ్జిహళ్లిలో ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు జరిగాయి అంటూ కూలీలు ఆందోళనకు దిగారు. స్పందించిన ఏపీఓ భక్తవత్సల, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, గ్రామ పెద్ద గిరిమల్లలు గురువారం విచారణ చేపట్టారు. విచారణకు వెళ్లిన ఉపాధి హామీ పథకం అధికారులతో ఉపాధి కూలీలు వాగ్వివాదానికి దిగారు. కొంతసేపు ఏమి జరుగుతుందో అని ఆందోళన కలిగిన తర్వాత వివాదం సద్దుమణిగింది. వారం రోజులు పని చేసినప్పటికీ తక్కువ పని దినాల వేతనాలు తమకు పడుతున్నాయని బినామీ పేర్లతో ఫీల్డ్ అసిస్టెంట్ డబ్బులు గుంజుతున్నాడంటూ ఆరోపించారు .బినామీ ఫీల్డ్ అసిస్టెంట్ వల్ల తమకు తీరని అన్యాయం జరుగుతుందని వాపోయారు .గట్టి పనులను పెట్టి తక్కువ వేతనాలు వేసివేధిస్తున్నారంటూ ఉపాధి కూలీలు అధికారులతో గొడవకు దిగారు. ఏపీవో భక్తవత్సల మాట్లాడుతూ రోజు మాస్టర్ రోల్ ప్రకారంగా పని దినాలు లెక్కించి వేతనాలు సక్రమంగా అందేల చూస్తామని ఉపాధి కూలీలకు హామీనిచ్చారు. బినామీ ఫీల్డ్ అసిస్టెంట్ నబీరసూల్ తొలగిస్తామన్నారు. అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్, మేటీలకు అధికారులు వత్తాసు పలికి పోయారే తప్ప కో తపడిన వేతనాల సంగతి తేల్చలేదని ఉపాధి కూలీలు ఆరోపించారు. ఉపాధి పనులు చేసిన తమకు వేతనాలు అందక పడిన శ్రమ వృధా అయిందని మహిళా కూలీలు ఆరోపించారు.

## ఖరీఫ్‌కు విత్తనాలు పంపిణీ చేయాలి

**విశాలాంధ్ర - కర్నూలు :** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా ఇంతవరకు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేయలేదని, అదే విధంగా పంటల రుణాలు ఇవ్వడం ప్రారంభించలేదని ప్రభుత్వం తక్షణమే రైతుల సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ఏపీ రైతుసంఘం నాయకులు ఒక ప్రకటనలో గురువారం డిమాండ్ మే నెల 27వ తేదీన జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల దగ్గర ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.నాగేంద్రయ్య,పి.పంపన్నగౌడలు కోరారు. వారం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నది. అరకొరగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. గత సంవత్సరం కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించారని, రైతుల దగ్గర విత్తనాలు లేవు,విత్తనాలు కొనడానికి డబ్బులు లేవు కావున 90 శాతం సబ్సిడీపై అన్ని రకాల విత్తనాలు రైతులకు అవసరమైన మేరకు ఇవ్వాలన్నారు. ఉచిత పంటల బీమా పథకం డబ్బులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి, ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని రైతు దగ్గర వ్యవసాయానికి పెట్టుబడులు లేవని రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వాలన్నారు. గత సంవత్సరం తీవ్రమైన కరువు ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించింది. ఇంతవరకు పంట నష్టపరిహారం డబ్బులు పూర్తిస్థాయిలో రైతులకు విడుదల చేయలేదన్నారు. జిల్లాలో అనేక మంది రైతులకు ఇప్పటికీ పంట నష్ట పరిహారం డబ్బులు వారి అకౌంట్ల లో జమ కాలేదన్నారు. ఈ నెల 27వ తేదీన తహశీల్దార్ కార్యాలయాల దగ్గర అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. అధిక సంఖ్యలో రైతులు, కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఆధునీకరించిన గదులు ప్రారంభం

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆధునీకరించిన గదులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో రహదారుల మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో 5 గదులు, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక గదిని ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ బాబు, ఈఈ(ఎలక్ట్రికల్) ఝాన్సీ రాణి, డిఈఈ రవిచంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం కోసిగయ్య రథోత్సవం

**విశాలాంధ్ర-కోసిగి:** గ్రామంలో వెలసిన కోసిగయ్య స్వామి రథోత్సవం గురువారం రమనీయంగా సాగింది. ఆలయ అర్చకులు శ్రీరాములు, ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం నుంచి ఫల, పుష్ప అలంకరణ, మహా మంగళహారతులు వంటి ప్రత్యేక పూజలు చేశారు. సాంప్రదాయ బద్ధంగా కోసిగి దొర కుటుంబస్తులు అయిన శ్రీనివాసు దొర, మురళీదొర, సుందర్ రాజు దొర ఇంటి నుంచి పూర్ణకుంభం గ్రామ పూరవీధుల గుండా వచ్చి రథోత్సవం వద్ద ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవం లాగుతారు. గ్రామ ఆచారం ప్రకారం స్వామివారిని దర్శించుకుంటే నూతన వధూవరులకు సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం, కొత్తగా పెళ్లయిన జంటలు స్వామివారి రథోత్సవంలో పాల్గొని మెక్కులు చెల్లిస్తారు. స్వామివారి రతోత్సవాన్ని పురస్కరించుకొని కోసిగితోపాటు ఇతర గ్రామాల ప్రజలు దర్శించుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ప్రసాద్, ఎస్సైల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఆలయ ఈవో దినేష్, సిబ్బంది, వైసీపీ, టీడీపీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మోడల్ వీవీ ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాట్లు పూర్తి చేయండి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** మే 23 వ తేది సాయంత్రం నాటికి మీడియా సెంటర్, కమ్యూనికేషన్ సెంటర్, మోడల్ వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని కంట్రోల్ రూం లో స్ట్రాంగ్ రూమ్ లైవ్ ఫీడ్ ను పరిశీలించిన అనంతరం ఈవీఎమ్ యంత్రాలను భద్రపరచిన లైఫ్ సైన్స్ బ్లాక్ ను, కౌంటింగ్ హాల్‌ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా లైఫ్ సైన్స్ బ్లాక్ మూడవ అంతస్తులో కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గ కౌంటింగ్ హాల్‌లో ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులు మోడల్ కొరకు ఏర్పాటు చేసిన వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నాణ్యతతో కూడిన మెటీరియల్‌తో పాటు నలుగురు సభ్యులు లోపల కూర్చునే విధంగా వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అబ్జర్వర్లకు ఇంజనీరింగ్, లైఫ్ సైన్స్, లైబ్రరీ బ్లాక్‌లలో ఒక గదిని ఏర్పాటు చేసి అందులో ఇంటర్నెట్ కనెక్షన్, ఫ్యాక్స్ కనెక్షన్ ఏర్పాట్లను కూడా త్వరితగతిన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఆర్ ఓ ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్, పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్, కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజ, డిఆర్ఓ మధు సూదనరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, కుడా వైస్ చైర్మన్, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి, టీడ్కో ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

# నిబంధనలతో మాకు పని లేదు

- యదేచ్ఛగా క్యాన్‌లలో పెట్రోల్, డీజల్ అమ్మకాలు

**విశాలాంధ్ర -దేవనకొండ :** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సీసాలు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఈసీ స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని పేర్కొంది. ఈ మేరకు ఈసీ ఆదేశాలతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ పెట్రోల్, డీజిల్ బంకుల యజమానులకు నోటీసులు పంపింది. పోలింగ్ తరువాత జరిగిన సంఘటనలపై ఎన్నికల కమీషన్ స్పందించి సంబంధిత ప్రాంతాల అధికారులపై కొరడా ఝులిపించి చర్యలు తీసుకుంది. దీనికి తోడు రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు వరకు పెట్రోల్ బంకుల్లో సీసాలకు, క్యాన్లకు పెట్రోల్ డీజిల్ విక్రయించవద్దని పెట్రోల్ బంకుల యజమానులకు హెచ్చరికలను జారీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే పెట్రోల్ బంకుల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఎన్నికల కమీషన్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ పెట్రోల్ బంకుల నిర్వహకులు యదేచ్ఛగా క్యాన్లకు, సీసాలకు పెట్రోల్, డీజిల్ విక్రయిస్తూ నిబంధనలతో తమకు పని లేదని, వ్యాపారమే ముద్దు అన్న తీరులో వ్యవహరిస్తున్నారు. దేవనకొండ పట్టణ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులో క్యాన్లకు, సీసాలకు పెట్రోల్, డీజిల్ యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఓట్ల లెక్కింపు వరకు విక్రయించవద్దని అధికారులు ఆదేశాలు ఇచ్చినప్పటికి పట్టించుకోకుండ క్యాన్లలో డీజల్, పెట్రోల్ విక్రయిస్తున్నప్పటికి పట్టించుకునే నాధుడే లేదని వాపోతున్నారు. ఒకవేళ ఓట్ల లెక్కింపులో అవాంఛనీయ సంఘటనలు జరిగితే వాటికి ఎవ్వరు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు. బహిరంగం గానే క్యాన్లలో, సీసాలలో పెట్రోల్, డీజల్ అమ్ముతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నిరేత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునన్నారని, ఇప్పటికైన ఎన్నికల కమీషన్ అధికారులు స్పందించి క్యాన్లలో, సీసాలలో పెట్రోల్, డిజల్ విక్రయిస్తున్న పెట్రోల్ బంకుల నిర్వహకులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సంతాన వరుదుడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

**విశాలాంధ్ర - తుగ్గలి/మద్దికెర:** కొలిచిన వారికి కొంగుబంగారమై సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలిగించు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విశేష పూజలు అందుకుంటున్నారు. గురువారం మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రదాత కొలిచిన వారికి కొంగు బంగారం సంతాన వరుదుడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం పౌర్ణమి సందర్భముగా స్వామివారికి పంచామృత అభిషేకాలు అర్చనలు నిజరూప దర్శనం విశేష పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తాలు పాల్గొని స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్ విజయ ప్రసాద్ యాదవ్ భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 24, మే 2024

# నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ మూల్యం చెల్లించాలి

**విశాలాంధ్ర - శిరివెళ్ల :** సర్కిల్ పరిధిలోని రుద్రవరం శిరివెళ్ల మండలాల పరిధిలోని ఆయా ఎన్నికల పోలింగ్ బూతులలో మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు సజావుగా,ప్రశాంతమైన వాతావరణంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, జరిగేందుకు సహరించిన విధంగానే జూన్ 9 వరకు శాంతి భద్రతల విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గోవింద పల్లె సిరివెళ్ల ఇతర గ్రామా లలో సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు సురేష్ ,మరియు నిరంజన్ తో కలిసి కేంద్ర బలగాలతో గురువారం భారీ కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ సెక్షన్ 144 సీఆర్పీసి,పోలీస్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున సర్కిల్ పరిధిలోని రుద్రవరం, శిరివెళ్ల మండలాల పరిధిలోగల గ్రామాలలో నలుగురు మించి ఎక్కువ మంది ఒకే చోట గుంపుగా ఉండరాదని సీఐ హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా బహిరంగ సభలు,సమావేశలు,ర్యాలీలు నిర్వహించరాదని జూన్ 4,5,6 తేదీలలో శిరివెళ్ళ సర్కిల్ పరిధిలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీలుగాని, పబ్లిక్ మీటింగులకు అనుమతులు లేవని తెలిపారు.ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం,సోషల్ మీడియాలో తప్పుడు సమాచార వదంతులను పోస్ట్ చేయడం చేయడం నేరమని.అలా రెచ్చగొట్టే విధముగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలకు గురై భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు. అనుమతులు లేకుండా బాణాసంచ కాల్చుడం రాజకియ పార్టీ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తల ఇంటి ముందు కవ్వింపు చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఉద్దేశపూర్వకంగా చట్టవ్యతిరేకంగా రెండు వర్గాల మధ్య కానీ,రెండు పార్టీల మధ్య కానీ, గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఉంచిందన్నారు.ప్రభుత్వ మద్యం షాపుల వద్ద బహిరంగ ప్రదేశాలలో కానీ మద్యం సేవించడం నేరమని, యువత ద్విచక్ర వాహనాల సైలెన్సర్ తీసి ఎక్కువ శబ్దం చేస్తూ, ప్రత్యర్థి నేతల రెచ్చగొట్టే విధముగా నడిపిన లేదా ఎటువంటి అల్లర్లు చేసిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అనుమతులు లేకుండా ఎక్కువ శబ్దాలు వచ్చే డి జే సౌండ్స్ ఏర్పాటు చేయడం వర్గాల పరంగా రెచ్చగొట్టే విధముగా సాహిత్యాలను మరియు విద్వేషపూరిత పాటలను పెట్టుట శిక్షార్హం అటువంటి వారిపై కేసులు నమోదు చేసి డి.జే సౌండ్ సిస్టం సీజ్ చేయబడునని సీఐ చంద్ర బాబు హెచ్చరించారు.

# మురికి కుంటలుగా మారిన రహదారులు

**విశాలాంధ్ర-నంద్యాల రూరల్:** నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో రహదారులు మురికి కుంటలుగా మారుతున్నా సంబంధిత అధికారులు దశాబ్దా గడుస్తున్నా పట్టించుకోకుండా ఉన్నారని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నంద్యాల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న చాపిరేవుల గ్రామంలో దశాబ్దాల తరబడి ప్రధాన రహదారి అయిన నంద్యాల నుండి బనగానపల్లెకు వెళ్లే రహదారిలో వందలాది వాహనములు తిరుగు తుంటాయి. కాగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు గ్రామాల అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.కానీ చాపిరేవుల గ్రామంలో మాత్రం సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా... లేక ప్రజా ప్రతినిధుల లోపమా, ఇంతవరకు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా పశు వైద్యశాల దగ్గర, అంగన్వాడి కేంద్రాల దగ్గర వీధుల వెంట నిరంతరము చెరువులు కుంటలు వలె మురికి నీరు పొర్లి ప్రవహిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ రహదారిలో ఎంతోమంది వాహన దారులు ప్రయాణిస్తూ కింద పడి గాయాలు పాలైన సందర్భాలు ఉన్నాయి. గ్రామంలో మురుగునీరు రహదారి పైనే ప్రవహిస్తుంది.గ్రామంలో ప్రధాన రహదారి వెంట సరైన మురుగు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో రహధారి వెంట జీవనం సాగిస్తున్న గ్రామంలోని ప్రజలు అవసరాల నిమిత్తము ఏదో ఒక రూపంలో కుటుంబ పనులు చేసుకుంటూ ఉంటారు. అందువల్ల మురుగు నీరు అంతా రోడ్డు పైకి వస్తోంది. కాలువలు నిర్మించారు కానీ అక్కడ ఉన్న మురికి నీటి కుంటలను తలపిస్తున్న సంఘటనను అందరూ మరిచిపోతున్నారు. వర్షాకాలం సమయంలో మాత్రం మురికి నీరుతో కాలువలు నిండిపోయి రోడ్డు పైకి వస్తుండంతో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ పరిస్థితి దాపురించిందని ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు అధికారుల పర్యవేక్షణ

లేకపోవడమే అంటూ విమర్శిస్తున్నారు.ముఖ్యంగా దశాబ్దాలు గడుస్తున్న గ్రామం అభివృద్ధి చెందకపోవడంతో మా బాధలు వర్ణాతీతం అంటూ గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలోని పశువుల ఆసుపత్రి సమీపంలో మురుగునీరు నిలువగా చేరి పోతుంది. దీంతో స్థానికులు రహదారిపై వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ప్రధానంగా గ్రామ సచివాలయం సమీపంలోని అంగన్వాడి కేంద్రం వద్ద నీరు నిలువ ఉండి చెరువుకుంటగా మారిపోయింది. కాబట్టి సంబంధిత అధికారులు గ్రామ వీధుల వెంట కాలువలు ఏర్పాటు చేసి ఉంటే బాగుంటుందని గ్రామస్తులు పత్రికా ముఖంగా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మంచినీరు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం

**విశాలాంధ్ర-హొళగుంద :** హొళగుంద పంచాయతీలోని దేవమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో గత 20 ఏళ్ల నుండి మంచినీరు సక్రమంగా అందడం లేదంటూ కాలనీ ప్రజలు లైబ్రరీ నాగరాజా, శరణ, బసవ మహిళలు గురువారం గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీరు అందరికీ వస్తున్న తమకు మాత్రం అందడం లేదని దీనివల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. తాము ఇంటి పన్ను, కొళాయి పన్నులు సక్రమంగా కడుతున్నప్పటికీ మంచి నీరు దొరకడం లేదని వాపోయారు .వేసవిలో నీటికి డిమాండ్ పెరిగిందని చివరి ఇండ్లకు నీరు దొరకక ఇతర ఇండ్లకు వెళ్లి నీటిని పట్టుకుంటామన్నారు. చివరి ఇంటి వరకు నీటిని సరఫరా చేయాలంటూ ఎన్నోసార్లు చెప్పినప్పటికీ సమస్యలు ఎవరు పట్టించుకోవడంలేదని అధికారులపై ధ్వజమెత్తారు. రాత్రి వేళల్లో నీటి కోసం ఎదురు చూసి మహిళలు అనారోగ్య పాలవుతున్నారన్నారు .అధికారులు మంచినీటి సమస్యను పరిష్కరించి సక్రమంగా నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .కోటవీధిలో నీరు రావడం లేదని ప్రజలు మంచినీటి కోసం నానా అవస్థలు పడుతున్నారని టిడిపి నాయకుడు గాలి వీరభద్ర గౌడ్ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ సమాధానం ఇస్తూ ఒకే మంచి నీటి ట్యాంకు ద్వారా ప్రజలకు త్రాగునీరు సరఫరా చేస్తున్నామని దేవమ్మ గుడి పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రత్యామ్నాయంగ త్రాగునీరు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నామని జనాభా పెరిగిందని కొళాయిలు ఎక్కువయ్యాయని అందువల్ల సమస్య ఏర్పడిందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తాను, సర్పంచ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నీటి సరఫరా చేయడానికి ఎల్లవేళల తాము అందుబాటులో ఉంటున్నామని అన్నారు.

# ఆధునీకరించిన గదులు ప్రారంభం

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆధునీకరించిన గదులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో రహదారుల మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో 5 గదులు, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక గదిని ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ బాబు, ఈఈ(ఎలక్ట్రికల్) ఝాన్సీ రాణి, డిఈఈ రవిచంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం కోసిగయ్య రథోత్సవం

**విశాలాంధ్ర-కోసిగి:** గ్రామంలో వెలసిన కోసిగయ్య స్వామి రథోత్సవం గురు వారం రమనీయంగా సాగింది. ఆలయ అర్చకులు శ్రీరాములు, ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం నుంచి ఫల, పుష్ప అలంక రణ, మహా మంగళహారతులు వంటి ప్రత్యేక పూజలు చేశారు. సాంప్రదాయ బద్ధంగా కోసిగి దొర కుటుంబస్తులు అయిన శ్రీనివాసు దొర, మురళీదొర, సుందర్ రాజు దొర ఇంటి నుంచి పూర్ణకుంభం గ్రామ పూరవీధుల గుండా వచ్చి రథోత్సవం వద్ద ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవం లాగుతారు. గ్రామ ఆచారం ప్రకారం స్వామివారిని దర్శించుకుంటే నూతన వధూవరులకు సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం, కొత్తగా పెళ్లయిన జంటలు స్వామివారి రథోత్సవంలో పాల్గొని మెక్కులు చెల్లిస్తారు. స్వామివారి రతోత్సవాన్ని పురస్కరించుకొని కోసిగితోపాటు ఇతర గ్రామాల ప్రజలు దర్శించుకు న్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ప్రసాద్, ఎస్సైల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వ హించారు. ఈ రథోత్సవంలో ఆలయ ఈవో దినేష్, సిబ్బంది, వైసీపీ, టీడీపీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంతాన వరుదుడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

**విశాలాంధ్ర - తుగ్గలి/ మద్దికెర:** కొలిచిన వారికి కొంగుబంగారమై సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలిగించు శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి విశేష పూజలు అందుకుంటున్నారు. గురువారం మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రదాత కొలిచిన వారికి కొంగు బంగారం సంతాన వరుదుడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం పౌర్ణమి సందర్భముగా స్వామివారికి పంచామృత అభిషేకాలు అర్చనలు నిజరూప దర్శనం విశేష పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తాలు పాల్గొని స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్ విజయ ప్రసాద్ యాదవ్ భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.

# జూన్ నెలలో వేలం పాటలు జరిపిస్తాం

**విశాలాంధ - హొళగుంద :** మేజర్ పంచాయితీ లోని వారపు సంత మార్కెట్ జాకాతి వసూలు, బస్టాండ్ వాహనాల రుసుముల వసూలు, పశువుల కమేల, సుజలా స్రవంతి ఫిల్టర్ నీటి వేలం పాటలను జూన్ నెల 20 తేదీ నుండి 25 తేది మధ్యలో జరుపుతామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ గురువారం తెలిపారు. గ్రామ సర్పంచ్ చెలువాది రంగమ్మ, ఉప సర్పంచ్ మీనాక్షి, వార్డ్ మెంబర్లు డిఎల్పిఓల ఆధ్వర్యంలో వేలంపాటలు జరుగుతాయని అన్నారు. కేవలం 9 నెలలకు మాత్రమే జరుగుతాయని దీనిని వేలంపాటదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. వేలం పాటలు పాల్గొనేవారు లక్ష రూపాయల ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలం పాటలు వేలంపాటదారులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాయతీ ఆదాయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేలం పాటల కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించామని అనుమతి వచ్చిన వేలం పాటలు నిర్వహిస్తామని వేలం పాటల్లో పాల్గొనేవారు పంచాయితీ దిన వేళల్లో గ్రామ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. సమావేశంలో వైకాపా నాయకుడు చెలువాది పంప, భంగిడి బాష పాల్గొన్నారు.

# టీడీపీ గెలవాలంటూ 101 టెంకాయలతో మొక్కుబడి

**విశాలాంధ్ర - పాములపాడు :** నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, అత్యధిక మెజార్టీతో గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని బైరెడ్డి శబరి కేంద్ర మంత్రి కావాలని మండల టీడీపీ యువ నాయకులు కురువ రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఎర్రగుడూరు గ్రామ సమీపంలోని ఎస్ఆర్ఎంసి ఒడ్డున వెలిసిన ఆంజనేయ స్వామికి 101 కాయలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరిగోపుల గ్రామ మాజీ జడ్పిటిసి నాగేశ్వరరావు, గాండ్ల సురేష్, గాండ్ల సాయి, తదితర యువ నాయకులు పాల్గొని 101 టెంకాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోకు అనుకూలంగా,వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఉద్యోగస్తులు ప్రజలు పెద్ద ఎత్తున ఓటు వేయడం జరిగిందన్నారు. ప్రజలను దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.నాగరాజు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఈశ్వర్, మధు, లింగారెడ్డి, తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం

**విశాలాంధ్ర-పెద్దకడబూరు :** మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం గురువారం అశేష భక్తవాహిణి నడమ కన్నుల పండుగగా జరిగింది. ఉదయం స్వామివారికి ఆలయ పూజారులు నరసింహయ్య, లక్ష్మీదేవ్ జలాభిషేకం, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పూర్ణ కుంభం, కలసం సీతారామిరెడ్డి ఇంటి నుండి ఊరేగింపుగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్దకు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని సుందరంగా అలంకరించిన స్వామివారి రథం వద్దకు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి రథంపై ప్రతిష్టించిన అనంతరం అశేష భక్తవాహిణి నడమ రథోత్సవం బసవన్న గుడి వరకు రమణీయంగా సాగింది. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దకడబూరు ఎస్ఐ మహేష్ కుమార్, మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్పీటీసీ రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ అనసూయమ్మ, మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, వైసీపీ నాయకులు జాము మూకయ్య, నారాయణ, మాధవరెడ్డి, జాము అంజినయ్య, టీడీపీ నాయకులు గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలోని ప్రజలు సోదర భావంతో మెలగాలని స్వామివారిని వేడుకొన్నారు.

# కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** రాయలసీమ యూనివర్సిటీలో జూన్ 4న నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఈ నెల 26 వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆర్వో లు, ఏఆర్వోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, కౌంటింగ్ నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ హాల్‌లలో ఒక్కొక్క హాల్‌లో 14 టేబుల్స్ తో పాటు ఆర్ఓ టేబుల్, అబ్జర్వర్ టేబుల్, టేబు లేషన్ టేబుల్స్, చైర్స్, కార్పెట్స్, ఫ్లెక్సీలు, టేబుల్ లపై సైనేజ్ బోర్డులు, అభ్యర్థులకు సీటింగ్ అరేం జ్మెంట్, వివి ప్యాట్ కౌంటింగ్ బూత్, ఇంటర్నెట్ కనెక్షన్ ఈ నెల 26 వ తేదీ లోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్ లోపల పనిచేసే సిబ్బంది నియామకాన్ని కూడా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆర్వోలను ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో నాలుగు వైపులా కూలర్లను నాలుగు స్టాండింగ్ ఏసీలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే కౌంటింగ్ హాల్ లోకి ఆర్వో, అబ్జర్వర్, ఒక ఏ ఆర్వో,కౌంటింగ్ స్పెషల్ ఆఫీసర్లకు మాత్రమే మొబైల్ ఫోన్ లను అనుమతించడం జరుగుతుందన్నారు.మిగిలిన వారికి పార్కింగ్ ఏరియా కు దగ్గర లో మొబైల్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఇందుకోసం తగినంత సిబ్బందిని నియమిం చాలని డిఆర్వోను ఆదేశించారు. నియోజక వర్గాల వారీగా ఏజెంట్ ఐడెంటిఫికేషన్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.. కౌంటింగ్ హాల్స్ బయట బారికేడింగ్, అన్ని బ్లాకుల్లో వాష్ రూమ్స్, కౌంటింగ్ ఏజెంట్లు ఇతర సిబ్బందికి మొబైల్ టాయిలెట్స్, లంచ్ కు సంబంధించిన టెంట్లను ఏర్పాటు చేయాల న్నారు. కంప్యూటర్స్, ప్రింటర్స్, స్కానర్లను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే డ్రమ్స్, ట్రేస్, పిజియన్ హోల్స్ వంటి స్టేషనరీ ఐటమ్స్ అన్నింటిని 26వ తేదీ లోపు ఆర్వో లకు అందచేయాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. 16 కౌంటింగ్ హాళ్లు, అబ్జర్వర్ రూమ్‌లలో ఇంటర్నెట్ కనెక్షన్, సీసీ కెమెరాల ఏర్పాటు 26వ తేదీ లోపు పూర్తి కావాలని కలెక్టర్ విసి కుడాను ఆదేశించారు. లంచ్ బ్రేక్ ఫాస్ట్ రిఫ్రెష్మెంట్ కు సంబంధించిన మెనూ ఫైనల్ చేసి ఈ నెల 26వ తేదీలోపు సప్లై ఆర్డర్ ఇచ్చేయాలని కలెక్టర్ డ్వామా పిడి, డిఎస్ఓ ను ఆదేశించారు. జూన్ ఒకటవ తేదీ లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్వోలను ఆదేశించారు. 24వ తేదీన జిఆర్‌సి కన్వెన్షన్ హాల్లో కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో దాదాపు 1100 మంది దాకా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొననున్నారని కలెక్టర్ సూచించారు.

# వర విన మల్లేశ్వర జాతరకు తరలి వెళ్లిన భక్తులు

**విశాలాంధ్ర-హొళగుంద :** బళ్ళారి జిల్లా సిరుగుప్ప తాలూకాలోని తెక్కలకోట కొండలో వెలసిన వరవిన మల్లేశ్వర జాతర మహోత్సవం కోసం గురువారం మల్లేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు స్థానిక కొంత మయ్య తాతకు మరియు పెద్దమ్మ అవ్వకు పూజారి చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు చేసి పసుపు బండారాన్ని భక్తులకు పుషారుమల్లేశ్వర స్వామిని మేళ తాళాలు, బీరప్ప డోలు తో భక్తుల జయ జయ ధనుల మధ్యపురవీధుల గుండా ఊరేగించారు భక్తులు ఎండలను లెక్కచేయకుండా స్వామివారి ఆలయం వరకు

పాదయాత్ర చేపట్టారు రథోత్సవానికి భక్తులు మహిళలు పిల్లాపాపలతో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు పూజారి చిన్న దేవన్న మాట్లాడుతూ స్వామివారి రథోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు పూజా కార్యక్రమాల్లో పాల్గొంటామని స్వామి వారి త్రిశూలం 3రోజులపాటు తమ పరిధిలో ఉంటుందని స్వామివారి ప్రాంగణంలో ఉన్న నీటి కొలనులో భక్తులు స్నానం చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపిన తర్వాత హొలాగుందకు చేరుకుంటామని అన్నారు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించిన జిల్లా పోలీసులు

**విశాలాంధ్ర - నంద్యాల :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు-2024 కౌంటింగ్ జూన్ 4న జరుగనున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆద్వర్యంలో ఆర్మడ్ రిజర్వు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీసు కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ నందు మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందనీ,

ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే సంబందిత అదికారుల అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జె.వి సంతోష్, ఇన్స్పెక్టర్లు రవీంద్ర, వెంకటేశ్వరరావు, ఆర్మడ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, హర్షవర్ధన్ రెడ్డి, స్పెషల్ పార్టీ ఇంచార్జ్ రాజశేఖర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగ్గా చెన్నకేశవుడి రథోత్సవం

- రథంపై ఆశీనులైన ఉత్సవమూర్తులు
- రథోత్సవంలో జనసంద్రమైన మిడ్తూర్
- మిడుతూరు ఈవో ఏడి వెంకటరమణ
- భారీ పోలీస్ బందబోస్తు మధ్య రథోత్సవం

**విశాలాంధ్ర -మిడుతూరు:** మండల కేంద్రమైన మిడుతూరులో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి వార్ల రథోత్సవం అత్యంత వైభవంగా భారీ జనసంద్రం మధ్య అత్యంత వైభవంగా కన్నుల పండుగగా సాగింది. సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి వార్ల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిలో ఆశీనులను చేసి భాజా భజంత్రీలు, మేళతాళాలతో రథం దగ్గరకు తీసుకువచ్చి రథం చుట్టూ ప్రదక్షిణల అనంతరం రథంపై ఆశీనులు చేసి రథానికి పూజ నిర్వహించిన అనంతరం గోవిందా.. గోవిందా అంటూ గోవిందుని నామస్మరణంతో రథంను ముందుకు లాగారు. చెన్నకేశవుడి రథోత్సవం తిలకించేందుకు భారీ జనం రావడంతో మిడుతూరు జనసంద్రంగా మారింది. అనంతరం రథోత్సవం పురవీధుల గుండా సాగింది. వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రథానికి కర్పూరం, టెంకాయ కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ముందుగా తహ శీల్దార్ తులసమ్మ తో పాటు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిడుతూరు ఎస్సై జగన్ మోహన్, నందికొట్కూరు రూరల్ సీఐ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు

బందోబస్తు నిర్వహించారు. ఆలయ ఈవో ఏడి వెంకటరమణ, నందికొట్కూరు పట్టణ సీఐ ప్రకాష్ కుమార్, జూపాడు బంగ్లా, ముచ్చుమర్రి, బ్రాహ్మణ కొట్కూర్ ఎస్సైలు లక్ష్మీనారాయణ, జయ శేఖర్, నాగార్జున, ఏఎస్ఐలు రఘురామయ్య, హరిప్రసాద్, పోలీస్ సిబ్బందితోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.